సగం గుట్టను తవ్వేశారు

- అక్రమంగా మట్టి సరఫరా చేస్తున్న అక్రమార్కులు
- ప్రభుత్వ భూమి నుంచి తరలింపు
- పట్టించుకోని అధికారులు



కొజన్‌కొత్తూర్ శివారులో ఎర్రండి గుట్ట నుంచి మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లు

ఇబ్రహీంపట్నం: ప్రకృతిని కొల్లగొడుతూ పైసలు సంపాదిస్తున్నారు. పచ్చని చెట్లను సైతం పడగొడుతున్నారు. గుట్టలను మాయం చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం మండలంలో మట్టి అక్రమ సరఫరా కొనసాగుతోంది. ఇంత జరుగుతున్నా రెవెన్యూ, మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికంగా ఆరోపణలు వినవస్తున్నాయి.

గుట్ట విస్తీర్ణం 10 ఎకరాలు..

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ముంపు గ్రామం కొజన్‌కొత్తూర్ గ్రామస్తులకు ఇబ్రహీంపట్నం మండలంలో భూములు, ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో వారంతా ఇక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. పునరావాస గ్రామం కింద సర్వే నంబర్ 202లో ఎర్రండి గుట్టను కొజన్‌కొత్తూర్‌కు కేటాయించారు. ఈ గుట్ట విస్తీర్ణం దాదాపు 10 ఎకరాలకు మించి ఉంటుంది. ఇప్పటికే దాదాపుగా సగం వరకు గుట్టను తవ్వేశారు. ప్రతిరోజూ 20 నుంచి 25 ట్రాక్టర్ల వరకు ఈ గుట్ట నుంచి మట్టి తరలిస్తున్నారు. రోజుకు ఒక ట్రాక్టర్ సుమారు 15 ట్రిప్పుల వరకు మట్టి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

పట్టించుకోని అధికారులు..

ఈ గుట్ట ప్రభుత్వ ఆధీనంలో ఉన్నప్పటికీ కొన్ని నెలలుగా మట్టి అక్రమ సరఫరా సాగుతోంది. జేసీబీలతో మట్టి తవ్వుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. ట్రాక్టర్ యజమానులు ఒక్కో ట్రిప్పుకు దూరాన్ని బట్టి సుమారు రూ.480 నుంచి రూ.500 వరకు వసూలు చేస్తున్నట్లు స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. 2020లో ఈ గుట్ట నుంచి మట్టి అక్రమంగా తరలిస్తుండటంతో అప్పటి తహసీల్దార్ స్వర్ణ పరిశీలించి ఈ గుట్ట ప్రభుత్వ భూమికి చెందినది కాబట్టి ఎవరూ అక్రమంగా మట్టి తరలించొద్దని ఒక బోర్డు ఏర్పాటు చేశారు. కాగా ఆ బోర్డును అక్రమార్కులు తీసివేసి ఎప్పటిలాగే మట్టి అక్రమ రవాణా చేస్తున్నారు. గుట్ట తవ్వేస్తున్నప్పటికీ వీఆర్‌ఏలు పై అధికారులకు తెలియజేయాల్సింది పోయి చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అక్రమంగా మట్టి సరఫరా చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మట్టి అక్రమ రవాణాను నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం



ప్రభుత్వ భూమి నుంచి మట్టి తరలిస్తే వారిపై చర్యలు తీసుకుంటాం. అక్రమంగా మట్టి తీస్తున్న ఎర్రండి గుట్టను పరిశీలించి ఎవరైతే జేసీబీ, ట్రాక్టర్ల ద్వారా మట్టి తీస్తున్నారో వారిపై చర్యలు తీసుకుంటాం.
– మహేశ్వర్, తహసీల్దార్, ఇబ్రహీంపట్నం

గ్రామ సమస్యల పరిష్కారానికే పల్లెనిద్ర



పల్లెనిద్రలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాలరూరల్: గ్రామాల్లో నెలకొన్న ప్రజల సమస్యల పరిష్కారానికే పల్లెనిద్ర ప్రారంభించినట్లు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం రాత్రి జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ఇంటింటికీ చేరుతున్నాయని, ఎవరికైనా చేరకపోతే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మరింత చేరువయ్యేందుకు 'మీరు నేను' కార్యక్రమం చేపట్టామన్నారు. దీని ద్వారా ప్రతీ గ్రామంలో పర్యటించి నేరుగా ప్రజల ఇంటివద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుని సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ పాలెపు రాజేంద్రప్రసాద్, సర్పంచ్ అంకం మమత, సింగిల్ విండో చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ నక్కల రాధ, రైతుబంధు కన్వీనర్ నక్కల రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్

జగిత్యాల: కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్ పార్టీ ఉంటుందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని 12వ వార్డుకు చెందిన నక్క శ్రీధర్, 6వ వార్డుకు చెందిన మలాద్రి ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. కాగా బీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వ ప్రమాదబీమా ద్వారా మంజూరైన రూ.2లక్షల విలువ గల చెక్కు అందజేశారు. రాష్ట్రంలో 60లక్షల మంది పైచిలుకు మంది బీఆర్‌ఎస్ సభ్యత్వం తీసుకున్నారన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు గట్టు సతీశ్, ప్రేమలత, గోపాల్, గంగాధర్, విజయ్, రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా పింఛన్లు

దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అత్యధికంగా పింఛన్లు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు గురువారం జిల్లా కార్యాలయంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో రూ.5లక్షలతో అభివృద్ధి పనులను ప్రారంభించారు. పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగరాజం, రవీందర్ పాల్గొన్నారు.

కంటివెలుగు కార్యక్రమం సందర్శన

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం తాళ్లధర్మారంలో జరుగుతున్న కంటివెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ గురువారం సందర్శించారు. ఈ మేరకు ఆయనే స్వయంగా చాలామందికి కంటి పరీక్షలు నిర్వహించాడు. అంతకు ముందు గ్రామాల్లో పలువురు మృతిచెందగా బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట కేడీసీసీ బ్యాంక్ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు, మాజీ జెడ్పీటీసీలు కొల్ముల రమణ, ముక్క శంకర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నల్ల మహిపాల్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నారపాక రమేశ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర అందక పసుపు రైతులకు నష్టం



పసుపును పరిశీలిస్తున్న నాయకులు

మెట్‌పల్లి: గిట్టుబాటు ధర అందక పసుపు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పసుపు కొనుగోళ్లను గురువారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా పసుపుకు అందుతున్న ధరల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పసుపు క్వింటాల్‌కు రూ.5వేలకు మించి ధర రావడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని రైతులకు గిట్టుబాటు ధర అందేలా చూడాలన్నారు. నాయకులు మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డితో పాటు, సంతోష్‌రెడ్డి, లక్ష్మణ్, గంగాధర్, రాజిరెడ్డి, ప్రశాంత్, రవి ఉన్నారు.

క్లుప్తంగా

దళితుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి



పట్టాలు పంపిణీ చేస్తున్న మంత్రి ఈశ్వర్

ధర్మపురి: దళిత వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఈ మేరకు మండలంలోని కమలాపూర్ గ్రామంలోని నిరుపేద దళితులైన 44 మందికి ప్రభుత్వ అసైన్డ్ భూమి 11 ఎకరాలకు సంబంధించిన పత్రాలను పంపిణీ చేశారు. ఒక్కో కుటుంబానికి 10 గుంటల చొప్పున 44 కుంటుంబాలకు మంత్రి భూమి పట్టాలు పంపిణీ చేశారు. డీసీఎమ్మెస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీపీ చిట్టిబాబు, వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ బత్తిని అరుణ, సర్పంచ్ కొండపల్లి లక్ష్మి ఉన్నారు.

మండలంలో మంత్రి పర్యటన

వెల్గటూర్: మండలంలో గురువారం మంత్రి కొప్పుల ఈశ్వర్ పర్యటించారు. మండలంలోని కోటిలింగాలలో కోటేశ్వరస్వామిని దర్శించుకొన్నారు. కాగా శనివారం మహా శివరాత్రి సందర్భంగా ఆలయంలో ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

నర్సరీ పరిశీలన

రాయికల్: మండలంలోని ఒడ్డలింగాపూర్, చింతలూరు గ్రామాల్లోని నర్సరీలను శుక్రవారం ఎంపీడీవో సంతోష్‌కుమార్ పరిశీలించారు. రోజురోజుకూ ఎండ తీవ్రత ఎక్కువ కావడంతో మొక్కల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.

దుకాణాల్లో మున్సిపల్ సిబ్బంది తనిఖీ

మెట్‌పల్లి: పట్టణంలోని పలు కిరాణ, చికెన్ సెంటర్లలో గురువారం మున్సిపల్ సిబ్బంది తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురి వద్ద నుంచి నిషేధిత ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకుని రూ.5వేల జరిమానా వసూలు చేశారు. వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లు వినియోగించినా, విక్రయించినా చర్యలు తప్పవన్నారు. తనిఖీల్లో ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్‌తో పాటు విష్ణు, ముజీబ్, రాజు, ప్రవీణ్ పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన



విద్యార్థులకు శానిటరీ ప్యాడ్స్ అందజేత

ధర్మపురి: మండలంలోని తుమ్మెనాల, నేరెల్ల ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థినులకు గురువారం పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనిసెఫ్ వలంటీర్ మారంపెల్లి శ్రావణి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆరోగ్యం–పరిశుభ్రత, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు శానిటరీ నాప్కిన్స్, ప్యాడ్స్ అందజేశారు. ప్రధానోపాధ్యాయులు గాదె శ్రీనివాస్, ఈశ్వరయ్య, టీటీయూ జిల్లా అధ్యక్షుడు జీతేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పేద యువతి పెళ్లికి చేయూత



పుస్తెమెట్టెలు అందస్తున్న ట్రస్ట్ సభ్యులు

కోరుట్లటౌన్: పట్టణానికి చెందిన పేద యువతి పెళ్లికి మెట్‌పల్లి ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు పుస్తెమెట్టెలు, భోజన సామగ్రి గురువారం అందజేశారు. పట్టణంలోని సాయిరాం కాలనీలో టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్ చేతుల మీదుగా పొలాస శ్రావణికి పుస్తెమెట్టెలు, 150 మందికి భోజనాలకు సరిపడా సామగ్రి అందించారు. ట్రస్ట్ అధ్యక్షుడు సుర్గి శ్రీనివాస్‌గౌడ్, కోరుట్ల ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్, ట్రస్ట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి జాతర

కథలాపూర్: మండలంలోని చింతకుంటలో వీరబ్రహ్మేంద్రస్వామి జాతర గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు. ఉత్సవాల్లో సర్పంచ్ భైర హేమలత, ఎంపీటీసీ బొడ్డు బాలు, ఉపసర్పంచ్ లోక నర్సారెడ్డి, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

కోరుట్ల: పట్టణంలోని కటిక వాడలో గల ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య గురువారం పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కల్పన



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

మేడిపెల్లి: పిల్లల ఉజ్వల భవిష్యత్‌కు బీజం ప్రాథమిక పాఠశాలలోనే పడుతుందని ఎమ్మెల్యే రమేశ్ బాబు అన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదివేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తోందని అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని తొంబర్రావుపేట్ గ్రామంలో మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.23లక్షలతో పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. గుండ్లపల్లి గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ నిర్మాణం కోసం భూమిపూజ చేశారు. అనంతరం ఈదుల లింగంపేట్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజుల్లో అర్హులందరికీ పెన్షన్లు అందజేస్తామని, అలాగే స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టుకునేందుకు రూ.3లక్షలు అందించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం రూ.30లక్షల విలువ గల కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ దావ వసంత, వైస్‌చైర్మన్ హరిచరణ్ రావు, సర్పంచ్‌లు సత్తమ్మ, సంపత్, వంగ వెంకటేశం, సత్తిరెడ్డి, భూమారెడ్డి, ప్రధానోపాధ్యాయులు తిరుమల్ పాల్గొన్నారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

కోరుట్లటౌన్: రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం కంటి వెలుగు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిందని మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య అన్నారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని 26వ వార్డు వినోబారోడ్ ఎన్‌యూపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. హెల్త్ సూపర్‌వైజర్ ధనుంజయ్, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, ఆర్పీ అనిత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎండపల్లి మండల కేంద్రంలో ప్రారంభం

వెల్గటూర్: ఎండపల్లి మండల కేంద్రంలో కంటి వెలుగు కేంద్రాన్ని గురువారం గ్రామ సర్పంచ్ మారం జలేందర్‌రెడ్డి ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ కంటి చూపు సమస్యలతో బాధపడే వారందరికీ కంటి పరీక్షలు చేసి సమస్య ఉన్న వారికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేస్తున్నారన్నారు.

శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

పెగడపలి: మండల కేంద్రమైన పెగడపల్లి శ్రీస్వయంభూ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా సామూహిక నవగ్రహ పూజ, హోమం, కుంకుమ పూజలు, అష్టోత్తర శతకలశస్థాపన, రుద్రహోమం, మంత్రపుష్పం తదితర ప్రత్యేక పూజలను గుండి శ్రీనివాస్‌శర్మ, రాజుశర్మ నిర్వహించారు. సర్పంచ్ మేరుగు శ్రీనివాస్, ఎంపీటీసీ జమునస్వామి, ఆలయ కమిటీ చైర్మన్ గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి పోచయ్య పాల్గొన్నారు.

ప్రజాగోస–బీజేపీ భరోసా



సమావేశంలో బీజేపీ కార్యకర్తలు, ప్రజలు

మేడిపెల్లి: మండలంలోని కల్వకోట గ్రామంలో గురువారం ప్రజాగోస–బీజేపీ భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలతో పాటు బీజేపీ అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మండల అధ్యక్షుడు ముంజ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బద్దం గంగారెడ్డి, దశరథరెడ్డి, ఇజ్రాయిల్, ఎస్‌ఎస్.రెడ్డి, మహేందర్‌రెడ్డి, రఘు, రమేశ్ పాల్గొన్నారు.

లింగేశ్వరుడి విగ్రహం పునఃప్రతిష్ఠాపన



పూజల్లో పాల్గొన్న భక్తులు

ఇబ్రహీంపట్నం: మండలంలోని ఎర్రండి గోదావరి వద్ద గురువారం ఘనంగా లింగేశ్వరుడి విగ్రహాన్ని పునప్రతిష్ఠించారు. అనంతరం గ్రామస్తులు భక్తులకు అన్నదానం చేశారు. మాజీ సర్పంచు దాసరి రాజవ్వ, దాసరి గంగాధర్, అర్చకులు ఒంకార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ ఎందుకు అమలు చేయడం లేదు



మాట్లాడుతున్న వెంకట్

మల్యాల: దేశంలోని 28 రాష్ట్రాల్లో అమల్లో ఉన్న ఆయుష్మాన్ భారత్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని బీజేపీ చొప్పదండి నియోజకవర్గ పాలక్ డాక్టర్ వెంకట్ ప్రశ్నించారు. ఈ మేరకు మండల కేంద్రంలో బీజేపీ మండలాధ్యక్షుడు నేరెళ్ల శ్రావణ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ప్రజా గోస, బీజేపీ భరోసా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఆసరాగా రూ.5లక్షల వరకు వైద్య సదుపాయం కల్పించేందుకు ఆయుష్మాన్ భారత్ పథకం ప్రవేశపెడితే సీఎం కేసీఆర్ ఎందుకు అమలు చేయడం లేదని, ఆయనకు వచ్చే నష్టం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే సుద్దాల దేవయ్య, మండలాధ్యక్షుడు శ్రావణ్ పాల్గొన్నారు.

సీనియర్ న్యాయవాది యాళ్ల రాజిరెడ్డి మృతి



యాళ్ల రాజిరెడ్డి

జగిత్యాలజోన్: జగిత్యాల బార్ అసోసియేషన్‌కు చెందిన సీనియర్ న్యాయవాది యాళ్ల రాజిరెడ్డి(77) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. జగిత్యాలరూరల్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన రాజిరెడ్డి 50 ఏళ్లుగా జగిత్యాల కోర్టులో న్యాయవాదిగా సివిల్, క్రిమినల్ కేసులు వాదిస్తూ, ప్రజల మన్ననలు పొందారు. గతంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా, ఎస్‌కేఎస్‌ఆర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేశారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. జగిత్యాలలో జరిగిన రాజిరెడ్డి అంత్యక్రియల్లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, న్యాయవాదులు పాల్గొన్నారు.

జాతరలో సేవకు తరలిన పారిశుధ్య కార్మికులు



వేములవాడకు తరలివెళ్తున్న కార్మికులు

మెట్‌పల్లి: వేములవాడలో జరిగే మహాశివరాత్రి జాతర సందర్భంగా సేవలందించడానికి మున్సిపల్ పారిశుధ్య కార్మికులు గురువారం తరలివెళ్లారు. 15మంది కార్మికులకు విధులు కేటాయించగా, వారంతా ప్రత్యేక వాహనంలో వెళ్లారు. మూడురోజుల పాటు అక్కడ పారిశుధ్య సేవలు అందించనున్నట్లు అధికారులు తెలిపారు. జాతర సందర్భంగా మెట్‌పల్లి డిపో నుంచి వేములవాడకు అధికారులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు.

పశువైద్య కేంద్రంలో పుణ్యాహవచనం

- సమాచారం ఇవ్వలేదని ప్రజాప్రతినిధులు, అధికారుల ఆరోపణ

ధర్మపురి: పట్టణంలోని నక్కలపేట రూట్‌లో ఉన్న ఇందిరమ్మ కాలనీలో రూ.25లక్షలతో నూతనంగా నిర్మించిన పశువైద్య కేంద్రంలో గురువారం పశు వైద్యాధికారి బద్దం రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పుణ్యాహవచనం నిర్వహించారు. కాగా స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులకు వైద్యాధికారి ఆహ్వానం పంపకుండా ఈ కార్యక్రమం నిర్వహించారని పలువురు ఆరోపించారు. సంబంధిత పశు వైద్యాధికారి రాజేందర్‌రెడ్డిని వివరణ కోరగా గురువారం మంచి రోజు ఉన్నందున కేవలం సిబ్బందితోనే పుణ్యాహవచనం మాత్రమే చేశామని, ఆస్పత్రిలో అన్ని వసతులు పూర్తయ్యాక ప్రారంభోత్సవానికి మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులను, సంబంధిత అధికారులకు ఆహ్వానం పంపుతామని చెప్పారు.

సంక్షిప్త వార్తలు

✦మూఢ నమ్మకాలపై అవగాహన

పెగడపల్లి: మండలంలోని లింగాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం మూఢ నమ్మకాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేశ్, హెచ్‌ఎం సత్యం పాల్గొన్నారు.

✦బీసీ సంఘం మండల కమిటీ ఎన్నిక

రాయికల్: బీసీ సంక్షేమ సంఘం మండల కమిటీని గురువారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బండారి సాయిరాజ్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా పుల్ల మల్లేశం, ఎనగందుల ఆనంద్, సంకోజి శేఖర్, ఆడెపు సురేశ్, ప్రధాన కార్యదర్శిగా ఆవుల రాజశేఖర్, కార్యదర్శులుగా బలుసు రంజిత్, తిరుమల మనోజ్, నచ్చినేని ప్రశాంత్, భారతపు నర్సయ్య, కార్యవర్గ సభ్యులుగా ఆకుల శేఖర్, ప్రణయ్, భారతపు రాజును ఎన్నుకున్నారు.

✦యువజన కాంగ్రెస్ కార్యదర్శి, ప్రధాన కార్యదర్శుల ఎన్నిక

ధర్మపురి: ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో గురువారం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సింహరాజు ప్రసాద్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి అసెంబ్లీ కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి సూచనల మేరకు ఎన్నుకున్నారు. వీరిలో అసెంబ్లీ జనరల్ సెక్రటరీలుగా సర్ద సాయికిరణ్, బాదినేని వెంకటేశ్, సందీప్‌రెడ్డి, పత్తిపాక శ్రీధర్, నంది తిరుపతి, కస్తూరి మల్లేశ్ ఉన్నారు. అదే విధంగా అసెంబ్లీ కార్యదర్శులుగా ఎండీ సజిద్, బిసగోని హరీశ్, అనిల్, నరేశ్, సాగర్‌లను నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన అధ్యక్షులు ఉన్నారు.

✦నియామకం

జగిత్యాలఅగ్రికల్చర్: బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా నూతన పరిశోధన, విధాన విభాగం కన్వీనర్‌గా వేముల కరుణాకర్‌రెడ్డి గురువారం నియమితులయ్యారు. ఈ మేరకు కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి నియామక పత్రం అందించారు. బీజేపీ జిల్లా నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, దశరథరెడ్డి, మోహన్‌రెడ్డి, నారాయణ, నర్సింహారెడ్డి, మల్లయ్య, మల్లేశ్ పాల్గొన్నారు.

✦కాంగ్రెస్ గ్రామశాఖ కమిటీ

రాయికల్: మండలంలోని ఒడ్డెరకాలనీ గ్రామశాఖ అధ్యక్షుడిగా బోదాసు రాజిరెడ్డి, ఉపాధ్యక్షులుగా సూర సాయిలు, నర్సారెడ్డి, నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా బోదాసు లక్ష్మీరాజం, కోశాధికారిగా వెంకటేశ్ గురువారం ఎన్నికయ్యారు.

సంత్ సేవాలాల్ జయంతి



పూజలు చేస్తున్న గిరిజనులు

ఇబ్రహీంపట్నం: శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతిని పురస్కరించుకుని మండలంలోని డబ్బా గ్రామం స్థానిక తండాలో జయంతి ఉత్సవాలు నిర్వహించారు. అఖిల భారత బంజారా సేవా సంఘ్ జిల్లా మాజీ అధ్యక్షుడు భూక్య గోవింద్‌నాయక్, సంత్ సేవాలాల్ మహరాజ్ దీక్షస్వాములు, యువకులు, తండా ప్రజలు పాల్గొన్నారు.

'అభివృద్ధి ఓర్వలేకనే ఫిర్యాదు చేశారు'

పెగడపల్లి: మండలంలోని శాలపల్లి పంచాయతీలో సర్పంచ్ తార, పంచాయతీ కార్యదర్శి నిధులు దుర్వినియోగం చేశారని ఎంపీటీసీ శోభ చేసిన ఆరోపణలు అవాస్తవమని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి అన్నారు. ఈ మేరకు శాలపల్లిలో గురువారం సర్పంచ్ తార బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి మాట్లాడారు. గ్రామాభివృద్ధి ఓర్వలేకనే ప్రతిపక్ష పార్టీకి చెందిన ఎంపీటీసీ తనపై ఎంపీడీవోకు తప్పుడు ఫిర్యాదు చేశారని ఆరోపించారు. నిధుల దుర్వినియోగం రుజువు కాకపోతే ఎంపీటీసీ పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉండాలని సవాలు విసిరారు. సమావేశంలో సురేందర్‌రెడ్డి, బండి వెంకన్న, తిరుపతి నాయక్, వీరేశం, లచ్చన్న, రాజిరెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

మల్లాపూర్: మహిళల కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని సర్పంచ్ భూక్య గోవింద్‌నాయక్ అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని సిరిపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం పంపిణీ చేశారు. కార్యదర్శి రంజిత్, అంగన్‌వాడీ టీచర్ సోమ లక్ష్మి, ఆశా కార్యకర్త సరిత పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

మల్లాపూర్: మండలంలోని రేగుంటలో హనుమాన్ దీక్ష స్వాములు సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవిత చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఆధ్యాత్మిక కేంద్రాలైన ఆలయాలకు రూ.వేల కోట్లు వెచ్చిస్తున్న సీఎం కేసీఆర్‌కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కనుల పండువగా శివపార్వతుల కల్యాణం



కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

వెల్గటూర్: మండల కేంద్రంలోని ద్వాదశ జ్యోతిర్లింగ సహిత అమరేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం ఆలయ ప్రాంగణంలో శివపార్వతుల కల్యాణం కనుల పండువగా జరిపించారు. ఆలయ ప్రధాన అర్చకులు గంట్యాల విద్యాసాగర్ శర్మ, సర్పంచ్ మేరుగు మురళి, ఎంపీటీసీ పెద్దూరి హారిక భరత్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.